




# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం । 17 । జూన్ । 2023 । పేజీలు : 7


# అభివృద్ధిలో రోల్ మోడల్ ఖమ్మం నగరం

### తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం
### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
### పట్టణ ప్రగతి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంలో ర్యాలీ

**ఖమ్మం, జూన్16(మనం బ్యూరో) :** అన్ని రంగాల అభివృద్ధిలో రోల్ మోడల్ గా ఖమ్మం నగరం యావత్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో త్రాగునీటి శాశ్వత పరిష్కారం లో భాగంగా రూ.10.23 కోట్లతో ఖమ్మం నగరం 5 డివిజన్ల పరిధిలో 20వ డివిజన్ రామ చంద్రయ్య నగర్ లో రూ.1.80 కోట్లతో నిర్మించిన 10 లక్షల లీటర్ల సామర్ధ్యం గల ట్యాంక్, 23వ డివిజన్ ఎస్.పి.ఆఫీస్ రోడ్ లో రూ.1.65 కోట్లతో నిర్మించిన 9లక్షల సామర్ధ్యం గల ట్యాంక్, 32వ డివిజన్ గుట్టల బజార్ లో రూ.3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్ధ్యం గల(బహుబలి) ట్యాంక్, 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. క్యాంపులోని రూ.1.80 కోట్లతో నిర్మించిన 10లక్షల లీటర్ల సామర్ధ్యం గల ట్యాంక్, 43వ డివిజన్ జడ్.పి.సెంటర్ లో రూ.1.50కోట్లతో నిర్మించిన 8లక్షల లీటర్ల సామర్ధ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ లను



నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగామంత్రి మాట్లాడుతూ. గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ఖమ్మం నగర అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందని మంత్రి అన్నారు. ఖమ్మం నియోజకవర్గ శాసనసభ్యులు గా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అభివృద్ధికి నోచుకోక సరైన రోడ్లు లేక, త్రాగునీరు రాక, ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, 7లో..

# మూడేళ్లలో వేగంగా సత్తుపల్లి అభివృద్ధి

### కలెక్టర్ విపి గౌతమ్
### 2014 నుండి నేటి వరకు 171.60 కోట్లు నిధులు మంజూరు
### సత్తుపల్లి ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య

**సత్తుపల్లి, జూన్ 16(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమంలో సఫాయి కర్మచారుల్ని గుర్తించి వారికి గౌరవ ప్రదం కల్పించాలని మన రాష్ట్ర ప్రభుత్వం సఫాయి కర్మచారుల భాగస్వామ్యంతో మునిసిపల్ కార్యాలయంలో సఫాయి అన్న సలాం అన్న, సఫాయి అమ్మ సలాం అన్న స్లోగన్ తో విగ్రహాలు ఏర్పాటుచేసినట్లు, సఫాయి కార్మికుల సేవల



గుర్తింపుకు ఈ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటిలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణం మూడు సంవత్సరాల్లో వేగవంతంగా అభివృద్ధి 7లో..

# గోరంత అనుమతి... కొండంత తవ్వకం



- --- చెలరేగిపోతున్న మట్టి మాఫియా
- --- యథేచ్ఛగా అక్రమ రవాణా
- --- రోజుకు రూ.లక్షల్లో ఆదాయం

**ఖమ్మం రూరల్, జూన్ 16 (మనం న్యూస్):** 'కుక్కపిల్ల.. సబ్బుబిల్ల. అగ్గిపుల్ల.. కాదేదీ కవితకు అనర్హం' అని శ్రీశ్రీ చెప్పిన మాటలను ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ అక్రమార్కులు బాగా వంటబట్టించుకున్నట్లున్నారు. ఇసుక, మట్టి కాదేదీ అక్రమ రవాణాకు అతీతం అన్నట్లుగా చెలరేగిపోతున్నారు. గోరంత అనుమతులు పెట్టుకుని.. కొండంతా తవ్వుకుంటూ.. రోజుకు రూ.లక్షల్లో ఆదాయం సంపాదిస్తున్నారు. ఈ అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు ఓ వైపు అధికార ఒత్తిడికి తలొగ్గి.. మరోవైపు కాసుల తూకానికి పూర్తిగా లొంగిపోయి తలాడిస్తున్నారు.



ఫలితంగా కొందరు అధికార పార్టీ నాయకులు యథేచ్ఛగా రేయింబళ్లు టిప్పర్లతో మట్టిని తోలేస్తున్నారు. పంచాయతీలకు పన్ను (రాయల్టీ) ఎగ్గొడుతున్నారు. రూరల్ కోరలు చాచిన మట్టి అక్రమ రవాణాపై ప్రత్యేక కథనం.

**నల్ల మట్టి గరుగుమట్టికి భలే గిరాకీ..**

సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు చదును చేసేందుకు, భవన నిర్మాణాలు, ఇతరా కమర్షియల్ కాంప్లెక్స్ పునాదులు పూడ్చేందుకు గరుగుమట్టిని (గ్రావెల్) వినియోగిస్తారు. గరుగుమట్టితో పాటు చెరువుమట్టికి కూడా విపరీతమైన గిరాకీ ఉంటుంది. ఈ ఎర్రమట్టి కొన్ని ప్రాంతాలలో మాత్రమే లభిస్తుంది. ఎక్కువగా ఈ మట్టిని పునాదులు పూడ్చేందుకు వాడతారు. ఖమ్మం 7లో..

# పలు కుటుంబాలను పరామర్శించిన మదన్ లాల్

**వైరా టౌన్, జూన్ 16(మనం న్యూస్) :** వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ శుక్రవారం వైరా మండలంలో, మున్సిపాలిటీలో పలుచోట్ల పర్యటించి పలువురికి నివాళులర్పించారు. అనంతరం పలువురిని పరామర్శించారు. వైరా మండలం విప్పులమడక గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పారుపల్లి రాజేష్ సుజాత,హర్ష వర్ధన్ ల చిత్రం పటంకు నివాళి అర్పించారు. అనంతరం రాజేష్ తల్లిదండ్రులను మదన్ లాల్ పరామర్శించారు. పూసలపాడు గ్రామంలో స్వాతంత్ర సమరయోధురాలు బొల్లినేని పగిడమ్మ మరణించిన విషయం తెలుసుకుని అక్కడికి వెళ్ళి పగిడమ్మ చిత్ర పటానికి నివాళి అర్పిచారు. అనంతరం అమె కుమారుడు వెంకటేశ్వరరావు పరామర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు లో గూగులోత్ దుర్గమ్మ మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి దుర్గమ్మ చిత్రపటానికి నివాళులర్పించి దుర్గమ్మ కోడలు కౌన్సిలర్ గుగూలోతూ లక్ష్మి బాయ్ ను పరామర్శించారు. ఒకటో వార్డులో మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగి కోపిల మధు మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి మధు చిత్రపటానికి నివాళులర్పించి మధు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 12 వార్డు లో రేచర్ల లక్ష్మి చనిపోయిన విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లి లక్ష్మి చిత్రపటానికి నివాళి అర్పించారు.



అనంతరం లక్ష్మి కుమారుడు రేచర్ల సత్యాం ను పరామర్శించారు. అనంతరం కాటేపల్లి రామకృష్ణ కు కాలు ఫ్రాక్చర్ అయన విషయం తెలుసుకొని ఇంటికెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైరా సొసైటీ డైరెక్టర్ దొంతేబొయన వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్ ,మేడూరి రామారావు, కొత్త వెంకటేశ్వర్లు, తాత నిర్మల, మేదరమెట్ల వెంకటేశ్వరావు, మేదరమెట్ల రాము ,పారుపల్లి నాగం,కొండయ్య, మూత్తమాల విజయరాజు ,ముత్తమల వెంకట రత్నం,గుజ్జర్లపూడి దేవరాజు పాముల వెంకటేశ్వర్లు ,కొల్లి నాగేశ్వరరావు ,విలసాగరం నరేష్, నలగొండ నాని, నల్లమోతు లక్ష్మీనారాయణ, నల్లబోలు వెంకటరెడ్డి, రంగా సత్యనారాయణ,మాదినేని సత్యనారాయణ,సైదూలు,శ్రీశాంత్ ,కారుకొండ బోస్,వల్లేపు రాము,యండ్రతి గోపాలరావు,బత్తుల వెంకటేష్ ఉన్నారు.

# రుణ దరఖాస్తు గడువును పొడిగించండి : బిసి హక్కుల పోరాట సమితి

**ఖమ్మం, జూన్ 16(మనం న్యూస్) :** వెనుకబడి తరగతులకు బిసి వృత్తి రుణాల కోసం ఆన్లైన్ తేదీని జూలై నెల వరకు పొడిగించాలని బిసి హక్కుల పోరాట సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బిసి హక్కుల పోరాట సమితి సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ బిసి రుణాల పై ఈనెల 20 వ తేదీ వరకు గడువు విధించారని కానీ ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు రావడానికి ప్రభుత్వ కార్యాలయాల్లో జాప్యం జరుగుతుందని సాంకేతిక సమస్యలు కూడా ఇబ్బంది పెడుతున్నాయని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని జూలై చివరి వరకు గడువు తేదీని పొడిగించాలని కోరారు. ఈ రుణ సౌకర్యాన్ని కొన్ని కులాలకే పరిమితం చేయడం సరైంది కాదని బిసి వర్గాలన్నింటికి వర్తింపజేయాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆరు లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇంకా చాలా మంది



ప్రభుత్వ కార్యాలయాల చుట్టు దరఖాస్తు చేసుకునేందుకు తిరుగుతున్నారని. ఆయన తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ను కూడా రూ. 1000 కోట్లకు పెంచాలని, అర్హులైన బిసి లందరికీ బిసి బంధు పథకాన్ని వర్తింపజేసి రూ. 10 లక్షలు అవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సిహెచ్ సీతామహాలక్ష్మి, నూనె శశిధర్, పగ్గిళ్ల వీరభద్రం, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ టాపర్ రశ్మిత వండర్ కిడ్ : ఎంపిడిఓ సుభాషిణి

**సత్తుపల్లి,జూన్ 16 ( మనం న్యూస్ ):** జాతీయ స్థాయి వైద్య విద్య ప్రవేశ పరీక్ష(నీట్) లో 52వ ర్యాంక్ సాధించి టాపర్ గా నిలిచిన గండికోట రశ్మిత నిజంగా వండర్ కిడ్ అంటు ఎం.పి.డి.ఓ సుభాషిణి ప్రశంసించారు. శుక్రవారం నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నీట్ టాపర్ రశ్మిత అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.పి.డి.ఓ సుభాషిణి మాట్లాడుతూ నీట్ టాపర్ గా నిలవడమే కాకుండా, అతి పిన్న వయస్సులో జాతీయ స్థాయి అంశాల్లో ప్రావీణ్యం సాధించటం, స్పష్టమైన లక్ష్యాలతో శ్రమించడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. చిన్న వయస్సులోనే విద్యకు సమాంతరంగా సామాజిక, రాజకీయ అంశాల్లో పట్టు సాధించడం, చాలా గొప్ప విషయం అంటు రశ్మిత తల్లిదండ్రులను అభినందించారు. రశ్మిత మాట్లాడుతూ రోజుకు 8 గంటల పాటు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివానని, తల్లిదండ్రుల ప్రోత్సహంతోనే తనకి ఈవిజయం సాధ్యపడిందన్నారు. నవ చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్ష,



ప్రధాన కార్యదర్శి గాదె నరసింహ రెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ లక్ష్మి రశ్మిత సత్తుపల్లి కీర్తి నీ జాతీయ స్థాయి కి ఇనుమడింపజేయడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రశ్మిత తండ్రి డాక్టర్ గండికోట రమాకాంత్, శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ పాలకొల్లు శ్రీనివాసరావు, నవచైతన్య సంస్థ డైరెక్టర్లు మాదిరాజు పుల్లారావు బోల్లిపోగు సురేష్, గాదె నాగు,రాగం శ్రీను, గుడిపుడి సుధీర్, ఏషయ్య, సందీప్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ ఆలియా షౌకత్ ఆలీని పరామర్శించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం టౌన్, జూన్ 16(మనం న్యూస్) :** ఇటీవలే కాలుకు స్వల్ప గాయమై పిఎన్విఎస్ ప్రసాద్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న 38వ డివిజన్ కార్పొరేటర్ ఆలియా షౌకత్ అలీ ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం



పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్ కమర్తపు మురళి, పాలెపు విజయ తదితరులు ఉన్నారు.



# ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేసిన ఐటిసి

**ఎర్రుపాలెం ,జూన్ 16(మనం న్యూస్):** మండల పరిధిలోని మీనవోలు గ్రామం లో గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ ఆధ్వర్యంలో ఐటిసి -ఎంఎస్ కె వారి సహకారం తో ఆదర్శ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏబిసి కమిటీ కి డ్రమ్ సీడర్, కోనోవీడర్, తైవన్ పంపు వ్యవసాయ పరికరాలు రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ధనిశెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు తగ్గించుటకు, ఆధునిక వ్యవసాయ విధానాలు అందించుట అనే ముఖ్య ఉద్దేశ్యలతో ఐ టి సి సంస్థ వారు గ్రామాలలో ఏ బి సి కమిటీ లు ఏర్పాటు చేసి వారికి వ్యవసాయ పరికరాలు అందజేశారు. ఈ పరికరాలు ద్వారా నాటు వేసే పద్దతి కాకుండా నేరుగా విత్తుకొనే పద్దతిలో వరి సాగు చేపట్టడం ద్వారా రైతులకు ఒక ఎకరాకు 8,000-10,000 రూపాయల వరకు అదా చేయడం జరుగుతుంది కావునా ఇట్టి పరికరాలను రైతులు ఉపయోగిచుకోగలరు అని సందర్భంగా రైతులను కోరారు . ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ , ఉప సర్పంచ్ నంద్రు వెంకట్రామ్మ ,ఎంపీటీసీ కె.మల్లికార్జున రెడ్డి , ఏ బి సి కమిటీ సభ్యులు, రైతులు,ఆదర్శ సంస్థ కామ్యూనిటీ ఆర్గనైజర్ బి.పుల్లారావు పాల్గొన్నారు.



# మేధావుల పై నల్లచట్టాల ప్రయోగం న్యాయం కాదు

**ఖమ్మం, జూన్ 16(మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్రం గర్వించదగ్గ మేదావి , గత 30 సం పైగా అనేక విశ్వవిద్యాలయల లో తన ప్రసంగాల ద్వారా చైతన్య పరుస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్ , ప్రొ॥ కాశీం లాంటి వేదావులను నల్ల చట్టాల పేరుతో నోరు మూయించాలని చూడటం న్యాయం కాదని చైతన్య వేదిక , స్పర్శ అధ్యయన వేదికల బాద్యులు తాళ్ళూరి వేణు , కాకి బాస్కర్ అన్నారు . మహిళా ఉద్యమ నాయకులు పిఓడబ్ల్యూ సంధ్య , అరుణోదయ విమలక్క , పద్మజ తదితరులు 152 మంది పై , ఇతరులపై రాజద్రోహ చట్టం (ఉపా) ప్రయోగిస్తూ ఎఫ్ఐఆర్ విడుదల చేయటాన్ని నిరసిస్తూ స్థానిక అంబేష్కర్ విగ్రహం వద్ద ప్రజాస్వామ్య , రాజ్యాంగ రక్షణ కావాలని ప్రదర్శన నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అనేక మంది మేదావులను , విద్యావేత్తలను , ఉద్యమకారులను బ్రిటిష్ కాలం నాటి నల్లచట్టాలు ప్రయోగించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని , అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికే రక్షణ లేకుండా పోతున్నదని వాపోయారు . మేధావులు అణిచివేత ఏమాత్రం న్యాయం కాదని అన్నారు . న్యాయం కోసం పోరాడే వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే అని సామాజిక బాధ్యతను మరచిపోతే భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు . తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల ముందు ఈ చట్టాన్ని ఎందుకు ముందుకు తీసుకు వొస్తున్నారో ప్రజలు , మేధావులు , విద్యార్థులు అర్థం చేసుకోవాలని అన్నారు . సమాజ శ్రేయస్సు కోసం పని చేసేవారిని రక్షించు కోవలసిన బాధ్యత తెలంగాణా సమాజంపై ఉందని , హరగోపాల్ , కాశీం, సంధ్య , విమల తదితర 152 మంది పై పెట్టిన ఉపా కేసును వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రేసీ జిల్లా నాయకులు గిరి , శోభ , హన్మంతరావు , సురేష్ , పిడిఎస్యూ నాయకులు మస్తాన్ , శ్రీకాంత్ , టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు చెల్లి బాబురావు , వెంకట్ నారాయణ , ప్రసాద్ , పూర్ణచందర్ రావు, శ్రీకాంత్ తెలంగాణా ఉద్యమకారులు సురేష్ , పార్టీ గాయకులు తేజ , క్రాంతి , అనంత వచ్చునాయక్ , యాకుబ్ , తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# బీసీలపై కెసిఆర్‌ది సవతితల్లి ప్రేమ

## మాజీమంత్రి సంభాని ఫైర్
## కుల వృత్తులకు రుణసాయంలో భారీమోసం
## కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌తో కేసీఆర్‌కి వణుకు
## గతంలో వచ్చిన అప్లికేషన్ల రద్దులో ఆంతర్యం ఏమిటో తెలపాలి
## ఇది బిసిల పై ప్రేమనా ? లేక ఎన్నికల స్టంటా ?



**సత్తుపల్లి టౌన్, జూన్ 16 (మనం న్యూస్):** గతంలో దళితులకు ముఖ్యమంత్రి పదవి, 3 ఎకరాల భూమి, దళితబంధు, ముస్లింలకు రిజర్వేషన్ల హామీ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో మొండిచేయి లాంటి మోసపూరిత హామీల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మరొకసారి బీసీలను మోసపూరిత మాటలతో అవమానపరిచే విధంగా కెసిఆర్ వ్యవహరించటం దురదృష్టకరం. రాష్ట్రంలో 135 బీసీ కులాలు ఉండగా కేవలం14 కులాల వారికి మాత్రమే లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. మిగతా 121 కులాలవారికి అవకాశం లేకపోవడం ఆందోళకరమైన విషయమని మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... గతంలో కూడా 3.5 లక్షలమంది ఆర్థికసహాయం కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మొండిచేయి చూపి చేతులు దులుపుకోవడం జరిగినది. మరలా బీసీ కులాలవారు ఆర్థిక సహాయం కోసం 9 లక్షల దరఖాస్తులు చేసుకుంటే ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయము అందించకపోగా ఇప్పుడు రాబోవు ఎన్నికలలో ఓట్లుకోసం బీసీ లను మోసం చేయడం కోసం లక్ష రూపాయల ఆర్థికమంత్రాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. ఇది మరోసారి బీసీ లను మోసంచేయడం కోసం కెసిఆర్ వేసిన ఎన్నికల ఎత్తుగడని తెలుపుతూ నిజంగా బీసీ కులాల మీద అంత ప్రేమఉంటే ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఒకే విడతలో 135 కులాల్లో ప్రతి కుటుంబానికి పూర్తిగా ఆర్థిక సహాయాన్ని అందించి మీయొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఏదో ఒక విధంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని వారిని మోసంచేయడం మీకు ఆనవాయితీగా మారిందని ఈసారి ప్రజలముందు నీ ఆటలు సాగవని హెచ్చరిస్తున్నాము అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీల కోసం ప్రత్యేక బీసీ డిక్లరేషన్ రూపొందించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేసారు.



## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన.. సర్పంచ్ పాయం

**కరకగూడెం, జూన్ 16 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ వద్ద సుమారు 60 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో స్థానిక సర్పంచ్ పాయం నరసింహారావు బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం వరదలతో లో కల్వర్టు సప్త కొట్టుకపోవడంతో రాయనపేట కౌవులూరు, ఎస్సీ గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని బిర్జి నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసినందుకు రేగాకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు



## ఉపాధి హామీ పథకం పై కుట్ర

**సత్తుపల్లి టౌన్, జూన్ 16 (మనం న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టగొట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ప్రతి ఏడాది ఉపాధి హామీ కూలీలను కలుసుకొని వారికి సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం, కోండ్రుపాడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్(ప్లాస్క్ వాటర్ బాటిల్స్), మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు.

## ప్రొఫెసర్ జి.హర గోపాల్‌పై రాజద్రోహం, దేశ ద్రోహం కేసులు దుర్మార్గం

### – సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, జూన్ 16 (మనం న్యూస్):** విద్యా వేత్తలు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పద్మజషాతో పాటు ప్రముఖ కళాకారులు, సామాజిక కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం'ఉపా'' కింద కేసు నమోదు చేయటం తీవ్ర విస్మయం కలుగుతుందని, ఇది దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జి.హరగోపాల్‌పై రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు నమోదవ్వటం దుర్మార్గమని బాధ్యతారహితంగా కేసులు నమోదు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ''ఉపా'' చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండాల్సింది కాదని, రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు పెట్టొద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఉపా చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హరగోపాల్ ప్రొఫెసర్గా పనిచేస్తూ అనేక పత్రికలకు వ్యాసాలు రాస్తూ రచనలు కొనసాగించారని, అలాంటి పుస్తకాల్లో ఆయన పేరు వున్నదని పోలీసులు చెబుతూ కేసు నమోదు చేయటం దుర్మార్గం అన్నారు. తెలంగాణలో అన్ని అంశాలపై అవగాహన వుండి రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి హరగోపాల్ అని పేర్కొన్నారు. తెలంగాణ సమకాలీన సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. అలాంటి హరగోపాల్‌పై ఉపా కేసు పెట్టి వేధించటం పాలకుల దుశ్చర్యకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే వారిపై పోలీసు నమోదు చేసిన కేసును ఉపసంహరించుకొనేందుకు చర్యలు తీసుకోవటం తెలంగాణ ప్రయోజనాలకు ఉపయోగదాయకంగా వుంటుందని నున్నా సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తూ తెస్తున్న ఇలాంటి దుర్మార్గమైన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ కేంద్రంలోని బిజెపికి సహకరించే వైఖరి కనిపిస్తుందని, వెంటనే పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నున్నా డిమాండ్ చేశారు.

## నాటు తుపాకులు ఉంటే చర్యలు తప్పవు..

### డిఎస్‌పి ఎస్.కె అబ్దుల్ రహమాన్...



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 16 (మనం న్యూస్ ) :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గూడేలలో, తండాలలో గాని ఎవరి వద్ద అయినా నాటు తుపాకులు, వేటాడే విల్లంబులు, వేట కొడవళ్ళు, మారణా యుధాలు లాంటివి ఉండే వాటిని పోలీస్ స్టేషన్లో అప్పగించాలని లేనియెడల వారిపై ఇండియన్స్ అర్మ్ కింద కేసు నమోదు చేస్తామని, విలేకరుల సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసి, మీ గ్రామాలలో ఎవరైనా అడవి జీవాలకు వేటాడే ఆయుధాలు ఉంటే మీరు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ వసంత కుమార్, ఎస్సు ఎస్ది షహీనా, సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకులు వేట కొడవళ్ళు అప్పగించండి : ఎస్ఐ రాజారామ్



**కరకగూడెం జూన్ 16 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎవరైనా తమ వద్ద ఉన్న నాటు తుపాకులు వేట కొడవళ్ళు కలిగి ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సరెండర్ చేయాలని ఎస్ఐ రాజా రామ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైనా మారన ఆయుధాలు కలిగి ఉంటే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. స్వచ్ఛందంగా తమ దగ్గర ఉన్న వస్తువులను అప్పగించాలని లేనియెడల పోలీస్ వారు పట్టుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మీడియా ప్రతినిధులు, సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు









**అన్నపురెడ్డిపల్లి, జూన్ 16(మనం న్యూస్ ):** మండల కేంద్రంలో అశ్వా రావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వృద్దులకు పండ్లు,మిఠాయిలు పంపిణీ చేశారు. మండల బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనీ ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత,జెడ్పీటీసీ భారత లావణ్య, మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, వైస్ ఎంపీపీ రామారావు, ఉప అధ్యక్షులు కోత్తురు వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హ్యుందాయ్ నూతన వాహనాన్ని ప్రారంభించిన జెడ్పీ ఛైర్మన్




**మధిర, జూన్ 16(మనం న్యూస్):** నూతన టెక్నాలజీ తోభారత్ హ్యుందాయ్ నుండి విడుదల కాబడిన రూరల్ ఫ్లోట్ ఆక్టివిటీ, ఉచిత టెస్ట్ డ్రైవ్ ఎల్ఈడి డిస్ప్లే గ్రాండ్ ఐ10 నియోస్ వెహికల్ ను భారత్ హ్యుందాయ్ మధిర నందు శుక్రవారం జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదగా ప్రారంభించారు.

# ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు ఆందోళన

## నాలుగేళ్లుగా ప్రేమించి మోసం చేశాడంటూ ఆగ్రహం : అండగా నిలిచిన కులస్తులు



**నేలకొండపల్లి, జూన్ 16(మనం న్యూస్) :** ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు, ఆమె బంధువులు ఆందోళనకు దిగిన ఘటన శుక్రవారం మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గంధం సుక్కయ్య ప్రభావతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. గత ఏడు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. పెద్ద కూతురుకి వారు ఉన్నప్పుడే పెళ్లి చేయగా చిన్న కూతురు రమ్య నాయనమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటుంది. వారి ఇంటి ఎదురుగానే ఉంటున్న బొడ్డు నాగులు వీదమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెలిద్దరికీ పెళ్లిళ్లు కాగా కుమారుడు శ్రీను చదువుకుంటున్నాడు. శ్రీను, రమ్య ఇద్దరు గత నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. శ్రీను తన తల్లిదండ్రులు, అక్క బావల ఒత్తిడితో మేనమామ కూతురుతో ఇటీవల పెళ్లి నిశ్చయమైంది. పూలు పండ్లు పెట్టుకుని నిశ్చితార్థానికి సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న ప్రియురాలు రమ్య తనను నాలుగేళ్లుగా ప్రేమించి నేడు నన్ను కాదని వేరొకరిని ఎలా పెళ్లి చేసుకుంటావంటూ శ్రీనుని నిలదీసింది. తన మేనమామ కూతురుతో పెళ్లి అనంతరం నిన్ను కూడా చేసుకుంటానని శ్రీను రమ్యను నమ్మించే ప్రయత్నం చేశాడు. శ్రీను మాటలతో తాను ప్రేమించి మోసపోయాననే విషయాన్ని గ్రహించిన రమ్య నన్ను కాదని మీ మేనమామ కూతుర్ని ఎలా చేసుకుంటావో చూస్తాను అంటూ తన కులస్తులు బంధువులందరినీ పోగేసి శ్రీను ఇంటి ఎదుట ఆందోళనకు దిగింది. ఆమె ఆందోళనకు కాలనీ కులస్తులంతా అండగా నిలిచారు. రమ్యను పెళ్లి చేసుకునే వరకు ఆమె తరపున అండగా ఉంటూ పోరాడతామంటూ కులస్తులు శపథం చేశారు. గ్రామ కులస్తులంతా తమ కుల కట్టుబాట్లు నిర్ణయాల మేరకు శ్రీనుతో రమ్య పెళ్లి అయ్యేంతవరకు శ్రీను ఇంట్లోనే రమ్య ఉండేలా నిర్ణయం చేశారు.



# కనుమరుగవుతున్న ఊర చెరువు

**ముదిగొండ, జూన్ 16(మనం న్యూస్) :** ముదిగొండ మండల కేంద్రంలో ఊర చెరువు నీటికి నిలయంగా పశువులకు దాహార్తిని తీరుస్తూ ఎంతో ఉపయోగకరంగా ఉంది. సర్వే నెంబర్ 387లో సుమారు 20 ఎకరాలు విస్తరించి ఉంది. దీంట్లో మునక్కా పట్టా పేరుతో కొందరు వ్యవసాయం చేసుకుంటున్నారు. చెరువు కుశించుకోబోతుంది. చేపల పెంపకం కూడా రెండు మూడు ఎకరాలు మాత్రమే పెంపకం జరుగుతుంది దీని ఆధారంగాన నిమ్మబాయి అనే పేరుతో ఒక బావిని నిర్మించారు. చెరువును ఆధారం చేసుకుని ఈ బావిని నిర్మించారు. వేసవికాలం రాకముందే చెరువులో నీళ్లు లేకుండా పోయాయి. పశువులు తాగునీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నాయి. చెరువులో ఉన్న ఆక్రమణలు తొలగించి చెరువును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రైతులకు కోరుతున్నారు.

# ప్రజా కంటక మోడీ, కెసిఆర్ లను గద్దెదింపుదాం

## గోల్ తండ హాత్ సే హాత్ జోడో లో రామసహాయం మాధవీ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూన్ 16 (మనం న్యూస్) :** ప్రజా కంటక పాలన అందిస్తున్న మోడీని, కేసీఆర్‌ను గద్దె దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి పేర్కొన్నారు. 95 రోజులు గా పాలేరు నియోజకవర్గం హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోల్ తండ గామపంచాయతీ పరిధి లోని గోల్ తండ, జింకల గూడెం లలో ఉపాధి హామీ కూలీల లను వారు పనిచేస్తున్న క్షేత్రలలోకి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జోడో యాత్ర సందేశాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, గతం లో కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం కాంగ్రెస్ ఏర్పాటు చేసిన వ్యవస్థలను నాశనం చేసి దేశాన్ని రాష్ట్రాన్ని అప్పుల కుంపటి గా మార్చాయని, గ్యాస్ సిలిండర్, నిత్యావసర వస్తువుల, డిజిల్, పెట్రోల్ ధరలను విపరీతం గా పెంచి పేద మధ్య తరగతి ప్రజలు పస్థులుండే పరిస్థితి తీసుకు వచ్చారు అన్నారు,. 2024 లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటం తథ్యం అని అన్నారు. అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు మధార్, బానోత్ వీరన్న, అబ్దుల్లా, సయ్యద్ కరీం, బానోత్ రమేష్, భానోత్ రఘు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**వైరా టౌన్, జూన్ 16(మనం న్యూస్) :** వైరా మండల కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు,వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కొండకుడెం గ్రామ నాయకులు ఏమ్ఎల్ పార్టీ నుంచి ఆళ్ళ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నుంచి పగడవరపు పుల్లారావు తో పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. తమ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైందని, అందుకే చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ ఎల్‌డిఎం కో-ఆర్డినేటర్ మద్దినేని రమేష్,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, పాలేటి నరసింహారావు, పోదిల హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, దొంతుబోయిన వీరభద్రం, కస్తాల గోపాలరావు, దారెల్లి దానియేలు,తోటపల్లి కృష్ణా,మోదుగు వెంకటేశ్వర్లు, బడుగుల గంగరాజు,వాడపల్లి నరసింహరావు, పఠాన్ అయుబ్ ఖాన్,షేక్ అఫ్జల్, పువ్వాళ్ళ రాము,బొర్రా గోవిందారావు, వెంపటి రంగా,గొల్లపూడి కృష్ణారావు, బోళ్ళ గంగారావు, అది ఆనందరావు, దొంతుబోయిన శ్రీను,తోటకూర గోపి,శంకర్ నాయక్,మద్ది వీరారెడ్డి,పాలకుర్తి నాగేశ్వర రావు,కొమరనేని కిరణ్,క్రిను, కాకాటి ఏసు మామిళ్ళపల్లి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవాలు



**కారేపల్లి, జూన్16 (మనం న్యూస్):** కారేపల్లి లోని కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు నిర్విరామంగా అనేక పూజ కార్యక్రమాలతో జరుగుతున్న వార్షికోత్సవాలు శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగిన పూర్ణాహుతితో ముగిశాయి. శుక్రవారం ఆలయంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఉదయం 6 గంటల నుంచి పంచామృతాలతో అభిషేకం, శ్రీ సుబ్రహ్మణ్య పాశుపత హోమం ఆవాహిత మండప హోమాన్ని నిర్వహించారు. ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, మండప ఉద్వాసనలు, ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుబ్రహ్మణ్య పాశుపత హోమంలో గ్రామంలోని భక్తులు భారీగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. కాగా ఈనెల 18వ తేదీ ఆదివారం సాయంత్రం అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని గ్రామంలోని మహిళలందరూ అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ, కార్యక్రమ అర్చకులు నాగ సాయి శర్మ, నాని శర్మ, సురేష్ శర్మ, ఉదయ్ కుమార్ శర్మ, ఆలయ కమిటీ మండెపూడి శ్రీనివాసరావు, కంచి రమేష్, రావూరి పండరి, ఓరుగంటి రాజు, చిన్ని శ్రీనివాసరావు, కంచి గురు సాయి దుర్గవరప్రసాద్, యర్ర నరసింహారావు, మైలవరపు సాయి భరత్, చిరునోముల రామారావు, కేసా రవికుమార్, సురేష్ బాబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు



**దమ్మపేట, జూన్ 16(మనం న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో బెక్కం బ్రదర్స్ టైల్స్ షాప్ వద్ద అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ మిఠాయిలు పంచారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పాలు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మెచ్చా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి మరిన్ని పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో,ఎంపిపి సోయం ప్రసాద్ ,మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు ,మండల ప్రధానకార్యదర్శి దొడ్డా రమేష్,వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు ,సర్పంచ్ ఊయ్యాల చిన వెంకటేశ్వరరావు ,ఊప సర్పంచ్ దారా యుగుందర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు యార్లగడ్డ బాబు ,యువనాయకులు పైడి సాయి , బెక్కం వెంకటేశ్వరరావు బెక్కం శామ్యూల్,అబ్దుల్ జిన్నా ,పానుగంటి చిట్టి బాబు ,వార్డ్ సభ్యులు కౌలూరి నాగయ్య అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్,పసుమర్తి రామబద్రం ఉయ్యాల లక్ష్మీనారాయణ, లోకేష్ , మీడియా మిత్రులు సి కె నాగార్జున ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో అబ్బుర పర్చే అభివృద్ధి

## అభివృద్ధి లో దూసుకుపోతున్న పట్టణాలు, నగరాలు
## 10 కి 10 సీట్లు గెలిచి, కేసీఆర్ కు బహుమతిగా ఇద్దాం
## మధిర పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎంపీ నామ



**మధిర, జూన్ 16(మనం న్యూస్)** : సీఎం కేసీఆర్ దార్శనికత, యువ నాయకుడు, మంత్రి కేటీఆర్ దిశ నిర్దేశకత్వం, నాయకత్వంలో తెలంగాణాలో 9 ఏళ్లలో ప్రపంచాన్ని అబ్బురపరిచే రీతిలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం పండుగ వాతావరణంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన మధిరలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడారు. కేసీఆర్ విప్లవాత్మకమైన సరికొత్త ఆలోచనలు , సంస్కరణల ఫలితంగానే దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి జరుగిందని అన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అనూహ్య ప్రగతిలో దూసుకుపోతు న్నాయని అన్నారు.వైకుంఠ దామాల నిర్మాణం ఒక చరిత్ర అన్నారు. తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని అన్నారు.ప్రపంచమే అబ్బురపడే విధంగా హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్ కు మరింత అండగా ఉండి,మంచి మెజార్టీతో గెలిపించుకొని , మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలోని 10 సీట్లను గెల్చుకొని కేసీఆర్ కు బహుమతిగా ఇద్దామని నామ అన్నారు.ఈ సందర్భంగా వేదికపై మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అంతకు ముందు నామ మీటింగ్ హాలు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బతుకమ్మలతో స్వాగతం పలికారు.మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల



కమలరాజు , రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు , జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి , పార్టీ నాయకులు వెంకట రెడ్డి, బొమ్మెర రామ్మూర్తి, మొండితోక జయాకర్ , రంగిశెట్టి కోటేశ్వరరావు, చావా రామకృష్ణ, కనుమూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, చావా వేణు, దిశ వెంకటేశ్వర్లు, అప్పారావు, మల్లాది వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ రమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో పర్యటించిన ఎంపీ నామా





**మధిర, జూన్ 16 (మనం న్యూస్)**:బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం మధిరలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. మధిర టౌన్ లోని రెడ్డి గార్డెన్స్ లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవంలో ఎంపీ పాల్గొని, మాట్లాడారు. పట్టణ ప్రగతి పథకంలో భాగంగా మధిర, జిల్లా, రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధి వారు తెలియజేశారు. అనంతరం మధిరలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మధిర టౌన్ , బాలికల ఉన్నత పాఠశాల రోడ్ లోని వాసిరెడ్డి ఉపేంద్ర కుమారుడి వివాహం ఇటీవల జరగగా వారింటికీ వెళ్లి నూతన వధువరులు సాయి నిఖిల్ - భవ్యలను ఆశీర్వదించారు. అదే ప్రాంతానికి చెందిన కోల గోపాలరావు కుమారుడి వివాహం ఇటీవల జరగగావారింటికి వెళ్లి నూతన వధువరులు కృష్ణ నాధ్ గాయత్రి లను ఆశీర్వదించారు. మధిర టౌన్ వినాయకుని గుడి సమీపంలో నివశిస్తున్న కోన జగదీష్ కుమార్తె పెళ్లి ఇటీవల జరిగింది. వారింటికి వెళ్లి నూతన వధువరులు సత్యశ్రీ - ప్రవీణ్ లను అక్షింతలు వేసి, దీవించారు. మంత్రం వాళ్ళ కుటుంబాలను ఎంపీ నామా నాగేశ్వరావు పరామర్శించారు మధిర టౌన్ వైరా రోడ్ వై.ఎస్.ఆర్ సర్కిల్ ఏరియాకు చెందిన ఆర్య వైశ్య ప్రముఖులు కొణతం రాంచంద్రరావు ఇటీవల చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి , ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, నివాలర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపి, భరోసా కల్పించారు.ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మధిర నాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మొండితోక జయాకర్, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, తాళ్లూరి హరీష్ పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, జూన్ 16(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం(గ్రామం)లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తగు జాగ్రత్తలు పాటిస్తూ పోటీలు నిర్వహించాలని కమిటీ వారికి సూచించారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ ప్లేయర్స్ తో, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో బాగంగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపా చట్టాన్ని రద్దు చేయాలి : తిమ్మిడి

**తిరుమలాయపాలెం, జూన్ 16 (మనం న్యూస్) :** నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల వెంటే ఉండి పోరాటాలు చేస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ వి సంధ్యక్క. హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ సార్ పై మరో 152 మందిపై పెట్టిన అక్రమ కేసు ఊప చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బచ్చోడు గ్రామ కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. వెన్న బోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను మాట్లాడకుండా చేయటమే కెసిఆర్. నరేంద్ర మోడీల లక్ష్యమే అన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రధానమంత్రిని బెదిరింపులకు పాల్పడ్డారని అంగ వికలాంగులైన ప్రొఫెసర్ సాయిబాబా నీ ప్రజాకవి రచయిత హక్కుల నాయకుడు వరవరరావు పై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే నాయకులపై మావోయిస్టులతో జంట కలపటం టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలకు సరైన పద్ధతి కాదని వారి పద్ధతిని మార్చుకోకపోతే రేపు రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పతనం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల లింగయ్య. అంగిరేకుల వెంకన్న. మల్లయ్య. ఉప్పమ్మ. గురవమ్మ. సురేష్. స్వప్న. ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.




## ఉపా కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి




**తిరుమలాయపాలెం, జూన్ 16 (మనం న్యూస్) :** తెలంగాణలో ప్రజా సంఘాలు, రచయితలు, హక్కుల సంఘాల నేతలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐ ఎ) ఉపా కేసు నమోదు చేయడం దుర్మార్గమని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారు. ప్రముఖ రాజనీతజ్ఞుడు,విశ్రాంతాచార్యులు, పౌర హక్కులనేత హర గోపాల్,పీఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య,అరుణోదయ విమల,పద్మజ, హక్కుల నేతలు లక్ష్మణ్ నారాయణ తదితరులపై ఎన్ ఐ ఎ ఉపా కేసు నమోదు చేయడం అన్యాయమని అన్నారు. దీన్ని సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఎన్ ఐ ఎ పెట్టిన అక్రమ కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ దుర్మార్గపు ప్రభుత్వ విధానాలను ఖండించాలని కోరారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి: ఎస్ఎఫ్ఐ



**ఖమ్మం టౌన్, జూన్ 16(మనం న్యూస్):** హన్మకొండ జిల్లాలో ఈ నెల 17న ఐటి మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ఒకరోజు ముందే ఎస్ఎఫ్ఐ నాయకత్వాని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లో నిర్బందించడాన్ని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్ కోరారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని, కాకతీయ యూనివర్శిటీలో హాస్టల్స్, మెస్, సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్న నాయకత్వాని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజంగా విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే పర్యటనలు సందర్భంగా భయపడి పోలీసులతో ఎందుకు ముందస్తు అరెస్టు చేయిస్తున్నారని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తాన, జిల్లా నాయకత్వాని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రూపు 4 పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టాలి

**మహబూబాబాద్, జూన్ 16 (మనం ప్రతినిధి):** గ్రూప్ 4 పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జూలై ఒకటో తారీకు నుండి నిర్వహించబోయే గ్రూపు 4 పరీక్షల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూపు 4 పరీక్షలకు జిల్లాలో 14 207 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుచున్నందున 46 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాసిల్దార్లను రూట్ ఆఫీసర్లుగా నియమించాలని, పరీక్షా కేంద్రాలను పర్యటించి మౌలిక వసతుల కల్పనపై నివేదిక తీసుకోవాలని ఆర్డీవోలకు సూచించారు. 46 పరీక్ష కేంద్రాలలో అత్యధికంగా మహబూబాబాద్ లోనే 18 కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్లను నియమించాలని అదేవిధంగా లైసన్ ఆఫీసర్లను కూడా నియమించాలన్నారు .నెలాఖరులో పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అవగాహన కల్పించేందుకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, అనంతరం వారి నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలన్నారు.సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయించాలన్నారు ఆర్టీసీ అధికారులు పరీక్షల సమయాలలో బస్సులను సకాలంలో నడిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు.పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ పర్యవేక్షణ లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఆర్ డి ఓ లు కొమరయ్య రమేష్ డి ఆర్ డి ఏ పిడి సన్యాసయ్య విద్యాశాఖ అధికారి రామారావు హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



మనం మహబూబాబాద్

## హరగోపాల్ పై పెట్టిన బూటకపు ఔఊపా కేసు ఎత్తివేయాలి : నల్లు సుధాకర్‌రెడ్డి

**కురవి జూన్ 16 (మనం న్యూస్) :** ప్రగతిశీల, ప్రజాస్వామ్య, పౌర, రాజ్యాంగ హక్కుల రక్షణ కై నిరంతరం పోరాటాలు నిర్వహించే ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి వ్యక్తులపై పెట్టిన బూటకపు ఉపా కేసును వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రము నుండి విడుదల చేసిన ఒక ప్రకటన లో వామపక్ష పౌర హక్కుల నేతలు తమ భావజాలాన్ని వ్యాపింప చేయకుండా బూటకపు కేసులతో అణిచివేయాలని చూస్తున్నారన్నారు. భారత రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, పౌర హక్కులను కాలరాసే ధోరణి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల శక్తులను బూటక ఉపా లాంటి కేసులతో నిర్బంధించాలని చూడడం పాలకుల అవివేకానికి నిదర్శనమని తెలిపారు.



# జాతీయ జెండాకు విలువేది..?

**విలువలేని బతుకమ్మ...?**
**పార్టీ ప్రచారాల కోసం ప్రభుత్వ సభలా...**
**ఎప్పుడు పడితే అప్పుడు బోనాలు,**
**సమాజం ఎటువైపు పయనిస్తుంది?**
**ఉద్యోగాలు లేక పెడదారిన యువలోకం**
**హంగులు ఆర్భాటాల కోసం**
**విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్ము?**
**ఓటర్లను పిచ్చోల్లుగా భావిస్తున్న**
**రాజకీయ నాయకులు, యువకుల్లారా**
**కదలిరండి మార్పు కోసం ప్రయత్నిద్దాం**
**ఇష్టాగోష్టిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్**
**అండ్ చైర్మన్ మంగళంపల్లి హుస్సేన్**

**పెద్దవంగర, జూన్ 16, (మనం న్యూస్) :** జాతీయ జెండా బతుకమ్మ బోనాలకు విలువ లేకుండా చేసిన ప్రభుత్వంపై ఉద్యమం చేయడానికి యువత ముందుకు రావాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అన్నారు, శుక్రవారం రోజున మండల కేంద్రంలో మనం న్యూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇష్టాగోష్టిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసేది రెండే రెండు సందర్భాలలో ఒకటి జనవరి 26, గణతంత్ర దినోత్సవం రోజు, రెండవది ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చిన రోజు ఎగరవేయడం చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు జగమెరిగిన సత్యం, అంతేకాకుండా మూడోసారి రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు కూడా ఎగురవేస్తారు, ఇది మన రాష్ట్రంలో ప్రజలందరికీ తెలిసిన విషయం విధితమే అని అన్నారు.



**జాతీయ జెండాను కించపరచడమేనా,,?**

మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం జాతీయ జెండాను ఎగరవేయడం కోకొల్లలు గా మారింది,ఎందుకనగా తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకుల స్వలాభం కోసం కొంతమంది స్వార్ధ రాజకీయాలతో జాతీయ జెండాకు విలువ లేకుండా చేస్తున్నారు, దాదాపు మూడు నాలుగు నెలలకు ఒకసారి చొప్పున సంవత్సరంలో 4, 5 సార్లు జాతీయ జెండాను ఎగరవేయడం అర్ధరహితమని సమాజానికి, జాతీయతకు విఘాతం కలిగించే విధంగా రాజకీయ పార్టీలు చేస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదేనా రాజ్యాంగం నేర్పిన నీతివంతమైన పాలనా దక్షత, ఇదేనా రాజకీయ నాయకులు చేస్తున్న జాతీయత సమానత్వం, ఇలాగేనా కొందరి రాజకీయ నాయకుల స్వలాభ స్వార్ధ రాజకీయాలలో నలిగిపోతున్న జాతీయ జెండా అని, ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగుల సైతం రాజకీయ పార్టీలకు పార్టీ కార్యకర్తలు లాగా సేవ చేస్తున్నారని తెలిపారు,విలువలేని బతుకమ్మ,,?.మన రాష్ట్రంలో రాష్ట్ర పండుగ బతుకమ్మ, ఈ పండుగ యొక్క గొప్పతనం తెలంగాణ రాకముందు దేశంలో ప్రపంచంలో నలుమూలల చాటే విధంగా చాలా గొప్పగా నాలుగు తరాల ప్రజలు మాట్లాడుకునే విధంగా ఉండేది కానీ ఇప్పుడున్న రాజకీయ పార్టీల చెరసాలలో చిక్కుకున్న బతుకమ్మ నాయకులు ఆడినప్పుడల్లా ఆడడం పాడినప్పుడల్లా పాడటమే జరుగుతుంది, సంవత్సరానికి ఒకసారి ఆడే బతుకమ్మ సంవత్సరంలో ప్రతి నెలకు ఒకసారి చొప్పున బతుకమ్మను బజారుపాలుగా ఈడుస్తున్నారు, ఇది రాజకీయ పార్టీలకు సభబేనా,,? ఎటువైపు తీసుకపోతున్నారు మన సంస్కృతి సాంప్రదాయాలను?, బతుకమ్మ అంటే ఎంతో పవిత్రత విలువతో కూడిన సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకగా ఉన్నటువంటి బతుకమ్మను ఇప్పుడున్న పరిస్థితులలో విలువ లేకుండా చేసి పార్టీల ప్రచారం కోసం బతుకమ్మను వాడుకోవడం వారి నికృష్ట రాజకీయాలకు ఇది సమంజసం కాదని, ప్రజలను, బతుకమ్మను బలి పశువులను చేస్తున్నారని ఖండించారు.

**గ్రామదేవతల పవిత్రతకు మారుపేరు బోనాలు**

గ్రామదేవతలకు 'బోనం' అంటే ఎంతో పవిత్రతో కూడిన నైవేద్యాన్ని దేవతలకు చెల్లించడం, అలాంటి బోనాలను గ్రామదేవతలైన ముత్యాలమ్మకు, దుర్గమ్మ, మైసమ్మకు పండుగల రోజు మాత్రమే చెల్లిస్తారు, కానీ ఇప్పుడున్న రాజకీయ పార్టీలకు మాత్రం ఏ పార్టీకి అనుకూలంగా ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రం బోనాలు చేయడం రాజకీయ నాయకుల ముందు ఊరేగింపుగా తీసుకుపోవడం పక్కకు పడేయడం ఇలా బోనానికి విలువ లేకుండా నీచమైన రాజకీయాల కోసం బోనమును వాడుకోవడం ఎంతో దురదృష్టకరమని సంస్కృతి సాంప్రదాయాలను భ్రష్టు పట్టించే విధంగా తెలంగాణ సమాజానికి ఉన్న విలువను నీళ్ల పాలు ప్రభుత్వ అధికారులు చేశారని, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఉన్నటువంటి విలువను తుంగలో తొక్కారని సమాజాన్ని ఈ విధంగా నాశనం చేయడం రాజకీయ నాయకులకు తగదని, ప్రజాస్వామ్యంలో రాజకీయాల చేయవచ్చు కానీ ప్రజలను పిచ్చోళ్లను చేసి నాయకుల సొంత అవసరాల కోసం పార్టీ ప్రచారాల కోసం సాంప్రదాయాలను నీరుగార్చడం తగునా అని ప్రశ్నించారు.

**ఉత్సవాల,,? పార్టీ ప్రచారాలా?ఓటర్లను సోమరిపోతులుగా మారుస్తున్న పార్టీలు**

రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు నిండిన తెలంగాణ రాష్ట్రానికి 10 సంవత్సరాలు గడిచినట్టుగా ఉత్సవాలు చేయడమే తప్పు, అందులో భాగంగా జాతీయ జెండాను, బతుకమ్మలను బోనాలను కించపరిచి రాజకీయ నాయకులు పబ్బం కడుపుకోవడం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించి ఉన్నటువంటి సంస్కృతిని మరిచిపోయి చీరసార కోసం, బిర్యానీ మందు సీసా కోసం రాజకీయ నాయకుల దగ్గర మోకరిల్లడం సమంజసం కాదు, దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం ప్రజల ఖజానా ఖర్చు చేస్తూ ప్రజల సొమ్ముతో పార్టీ ప్రచారాలు, హంగులు ఆర్భాటాలతో భోజనాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వం చేసినటువంటి తప్పులను, లోటుపాట్లను కప్పిపుచ్చుకునే విధంగా ప్రజలను తమదారికి తెచ్చుకునే విధంగా మరల్చడం వీటన్నింటిని చూస్తుంటే ఈ తెలంగాణలో సమాజం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాజకీయాలు నడుస్తున్నాయని ఇలాంటి స్వార్ధ రాజకీయాలను ప్రజలు పక్కకు పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలకు హితబోధ చేసే ప్రయత్నం చేశారు.

**రైతన్నను ఆదుకోవడంలో లేని శ్రద్ధ, ఉత్సవాలపై ఎందుకు,,?**

రాష్ట్రంలో రైతన్నలు పడుతున్న గోస అంతా ఇంతా కాదు ఏ దేవుడికి చెప్పిన తీర్చలేని వేద తీరని కథ, ఆరుగాలం కష్టపడి పంట వేసుకుంటే రాళ్లవానతో నష్టపోయిన రైతులు పంట సాయం కోసం ఎదురుచూస్తూ నిరీక్షిస్తున్నారు, పంటకు గిట్టుబాటు ధర రాక ధాన్యాన్ని కొనే దిక్కు లేక కొన్న ధాన్యానికి డబ్బులు రాక అన్నదాత పడుతున్న ఆవేదన అంతా ఇంత కాదు అంతులేనిది, రైతు రుణమాఫీ లేదు ఇస్తానన్న గొర్రెలు ఇవ్వలేదు యువతకు జాబులు లేవు కొత్త రేషన్ కార్డులు లేవు డబుల్ బెడ్రూంలో లేవు ఉచిత విద్య లేదు ఉచిత వైద్యం లేదు ఇందుకేనా మనం తెచ్చుకున్న తెలంగాణ తెలంగాణ ఏర్పడితే నీళ్లు నిధులు నియామకాలు ప్రతి ఇంటికి సమృద్ధిగా లభిస్తాయని ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెందుతారని భావించి బడుగు బలహీన వర్గాలు సబ్బండ జాతి ఉద్యమంలో పాల్గొని ఎన్నో కష్టనష్టాలకు గూర్చి తెలంగాణ సాధిస్తే రాష్ట్ర పాలన రజాకార్ల పాలనలాగా నిజాం ప్రభుత్వ పాలన లాగా ఉందని రాజకీయ పండితులు భావిస్తున్నారు ఇందుకేనా మనం తెచ్చుకున్న తెలంగాణ ఈ ప్రజల కోసం అయితే తెలంగాణను తెచ్చుకున్నాము అదే ప్రజలు హరిగోశపడుతుంటే ఈ ప్రభుత్వానికి కళ్ళు లేవా అని ప్రశ్నిస్తున్నారు ప్రతి ఒక్క ఉద్యోగస్తులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తుంటే రైతన్నలు ఉరి వేసుకుని ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఉద్యోగాలు రాక యువత పెడదారిన పడుతుంటే ఇదేనా బంగారు తెలంగాణ ఇందుకేనా మనం సాధించుకున్నది ఒక్కసారి ఆలోచించి అడుగు వేయాలని ప్రతి ఒక్కరూ చర్చించాల్సిన అవసరం ఇకముందు ఉన్నదని ప్రజలందరికీ తెలంగాణ సమాజానికి సూచించారు.

# అభివృద్ధిలో రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధభరితంగా ఉండేదన్నారు. ముఖ్యంగా ఖమ్మం త్రీ టౌన్లో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదని, దానిని నేడు శాశ్వతంగా పరిష్కరించగలిగామని, గుట్టల బజార్ లో రూ.3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్థ్యం గల బహుబలి ట్యాంక్ తో మొత్తం గృహాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు. సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తు, అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. నేడు రాష్ట్రంలో ఖమ్మం నగరాన్ని ఒక రోల్ మోడల్ గా నిలిపామని పేర్కొన్నారు.

ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తనవంతు కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపాలని దృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల నేతృత్వంలో, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో నేడు ఖమ్మం నగరం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లుకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమన్నారు. ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదని. నేడు బల్లెపల్లి, కాల్వఒడ్డు వైకుంఠధామంల ముందు ప్రజలు సెల్ఫీలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. నగర ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు, ఓపెన్ జిమ్లు, పబ్లిక్ టాయిలెట్స్, తాగునీరు ఇలా అనేక వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం, అభివృద్ధి కోసం దాదాపు 2 వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందన్నారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్ లు, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్ లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరుకొసం నూతన ఓవర్ హెడ్ టాంక్ లు, అన్ని జంక్షన్ లలో కూడళ్లు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామని మంత్రి అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా చిన్న సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించి పరిష్కరించుకుంటున్నామని వివరించారు.

అనంతరం అవతరణ ఉత్సవాల వేడుకల్లో భాగంగా ఎస్.అర్.అండ్.బి జి ఎన్ అర్ మైదానం నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ సిబ్బంది చే భారీ సంఖ్యలో చేపట్టిన వాహనాలతో ర్యాలీ ప్రదర్శనను మంత్రి పువ్వాడ అజయ్కుమార్ జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ లు రాధికా గుప్తా, మాయంక్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, బి.జి. క్లైమెంట్, మక్బూల్, దొన్వాన్ సరస్వతి, పగడాల నాగరాజు శ్రీవిద్య, పబ్లిక్ హెల్త్ ఇ.ఇ.రంజిత్, డి.ఇ. రంగారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో వేగంగా



(మొదటి పేజీ తరువాయి)

చెందిదన్నారు. నగరాలకు ధీటుగా షాపింగ్ మాల్స్, వ్యాపార, వాణిజ్య రంగాలు వెలిశాయని, 2020 సంవత్సరంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పరిశీలకులుగా తాను సత్తుపల్లికి రావడం జరిగిందని అప్పుటికి ఇప్పటికి గుర్తించలేనంతగా అభివృద్ధి చెందిదన్నారు. సఫాయి కర్మచారులు కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి పారిశుధ్య పనులు చేశారని, ఇకముందు కూడా ఇదే విధంగా సేవలు అందించాలన్నారు. సఫాయి కర్మచారుల సేవలను గుర్తించిన ప్రభుత్వం వేతనాలు ఏడు వేల నుండి డబుల్ చేయడం జరిగిందన్నారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం, కౌన్సిల్ హాల్ కార్పోరేట్ ఆఫీసులకు ధీటుగా నిర్మించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా విశాలమైన రోడ్లు మూడు సంవత్సరాల్లో ఊహించలేనంతగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ సందర్భంగా ఇంత చక్కగా నడిపిస్తున్న పాలకవర్గాన్ని కలెక్టర్ అభినంధించారు. సత్తుపల్లి శాసనసభ్యులు నిరంతరం నిధులు తెప్పిస్తూ టి.ఎఫ్.ఐ.డిసి నుండి 26 కోట్లు నిధులు తెప్పించడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేయించడం జరిగిందన్నారు. ఐదు, ఆరు నెలల్లో పనులన్నీ పూర్తి అవుతాయన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి 30 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అట్టి నిధులతో అభివృద్ధి పనులను పూర్తి చేసుకొని సతుపల్లి పట్టణం రూపురేఖలు మారిపోతాయన్నారు. అభివృద్ధిలో భాగస్వాముల వుతున్న మున్సిపల్ సిబ్బంది, అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్రవెంకటవీరయ్య మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కె.చంద్రశేఖర్రావు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు కె.టి.ఆర్ విజన్, చొరవతో నిధులు సమకూర్చి పట్టణాన్ని ఖమ్మం నగరానికి ధీటుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు సత్తుపల్లి పట్టణం నేటి సత్తుపల్లి పట్టణం అభివృద్ధిని గమనించాలన్నారు. 2014 నుండి ఇప్పటి వరకు 171 కోట్లు 60 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అట్టి నిధులతో సత్తుపల్లి నగరాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. సత్తుపల్లి పట్టణంలో అర్బన్ పార్కు ఉండడం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరిగిందన్నారు. సత్తుపల్లి పట్టణంను జిల్లా కలెక్టర్ మూడు సంవత్సరాల క్రితం వచ్చిన సందర్భంలో ఎలా ఉందో నేడు ఎంత అభివృద్ధి చెందిందో తెలియజేయడం జరిగిందన్నారు. మరో 35 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోవడం



జరుగుతుందన్నారు. పట్టణంలో బి.ఆర్ అంబేద్కర్ పేరున నూతన ఏ.సి ఆడిటోరియంను నిర్మించు కోవడం జరుగుతుందన్నారు. మైనారిటీ సోదరులకు రూ. 2 కోట్లతో షాదిఖానాను నిర్మించేందుకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రజకులకు మోడ్రన్ దోబీఘాట్ కం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పిల్లర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజల అవసరాల మేరకు తామర చెరువును బతుకమ్మ ఘాట్గా మార్చి నిర్మాణం పనులను జరుగుతున్నాయన్నారు. సత్తుపల్లి ఊరు చివరనున్న చెరువును అత్యంత సుందరంగా తీర్చి దిద్ది పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే పనులు జరుగుతున్నాయన్నారు. అంతకు ముందు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పారిశుధ్య కార్మికులతో జి.వి మాల్ నుండి పురపాలక సంఘం వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ సత్తుపల్లి శాసనసభ్యులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ కమీషనర్ సుజాత, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, గంధ్రాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఏ.సి.పి రామానుజం, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలారాణి, ఎం.పి.పి హైమావతి, పెనుబల్లి అలేఖ్య, జడ్పిటిసి రామారావు, తహశీల్దారు శ్రీనివాసరావు, ఎం.పి.డి.ఓ సుభాషిణి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# గోరంత అనుమతి.. కొండంత తవ్వకం

(మొదటి పేజీ తరువాయి)

రూరల్ మండలంలో పుట్టగొడుగు లాగా వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్లలో చదును చేయడానికి గరుగుమట్టి, ఎర్రమట్టిని వాడతారు. అదేవిధంగా ఇటుక బట్టీలకు చెరువు మట్టి వాడుతారు దీంతో వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా చెరువులు, కుంటల నుంచి బంక, ఒండ్రుమట్టిని తరలిస్తారు. ఈ మట్టిని ఇటుకల తయారీకి వినియోగిస్తారు. గరుగుమట్టి టిప్పర్ రూ.3000, ఒండ్రుమట్టి రూ.2500, ఎర్రమట్టి రూ.5000 ధర పలుకుతోంది. ఈ మట్టిని తరలించడానికి గనులు, భూగ ర్భ శాఖ అనుమతి తప్పని సరి. ఇందు కోసం క్యూబిక్ మీటర్ చొప్పున ప్రభుత్వానికి చలానా చెల్లించాలి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఎక్కడో ఒకటో, రెండో తీసుకున్నా.. ఆ ముసుగులో వందల ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు. అనుమతులు లేకుండానే.. యథేచ్ఛగా తరలించేస్తున్నారు. ఖమ్మం జిల్లా గనులు, భూగర్భ శాఖ అదనపు సంచాలకులు తెలిపిన ప్రకారం.. కొన్ని ప్రాంతంలో కొందరికే మాత్రమే అనుమతులు ఇచ్చారు. రూరల్ మండలంలో అనుమతిచ్చిన చోట నుంచే మట్టిని తరలించాలి. అయితే ఖమ్మం పట్టణంలో రోజూ వందల సంఖ్యలో ట్రిప్పర్ల మట్టిని తరలిస్తున్నాయి. స్వయంగా ఈ మట్టి తరలింపులో అధికార పార్టీ నాయకులు, వాళ్ల అనుచరులే ఉండడంతో.. అటు గనులు భూగర్భ శాఖ అధికారులు, ఇటు రెవెన్యూ, పోలీసు అధికారులు ఎవరూ మట్టి తరలింపు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఖమ్మం రూరల్ లో పెద్ద చెరువులో అనుమతులు లేకున్నా..పెద్ద పెద్ద గుంతలు చేసి మట్టిని తరలించారు. రూరల్ మండలం వరిగె మార్గంలో గరుగుమట్టి కోసం గుట్టలను తవ్వేశారు. ఇప్పుడు పెద్ద గుంతలు కనిపిస్తున్నాయి. మండలంలో నుంచి అనుమతి తీసుకుని.. నిబంధనలకు విరుద్ధంగా మీటర్ కంటే ఎక్కువగానే మట్టిని తవ్వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే మండలంలో చెరువులో అనుమతులు లేకుండా పెద్ద గుంతలు తవ్వి మట్టిని తరలించారు. అనంతరం భారీ నీటిపారుదల శాఖ అదికారులు, రెవెన్యూ అధికారులు ఆ చెరువు, కుంటలను సందర్శించి ఇంక మట్టి తోలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మట్టి అక్రమార్కుల దెబ్బకు చిన్న, చిన్న గుట్టలు కనుమరుగైపోతున్నాయి. కొన్ని గ్రామాల ప్రాంతంలో గుట్టల్లో నుంచి మట్టిని తరలించేందుకు వీలుగా ప్రత్యేకంగా రోడ్లను ఏర్పాటు చేసుకున్నారు. రూరల్ లో కొన్ని ముఠాలు మట్టి తరలింపులో బిజీబిజీగా ఉన్నట్లు సమాచారం. ఇక్కడమట్టిని తోలడానికి అనుమతి తీసుకుంటే లోడు ఒక రేటు, అనుమతి లేకుండా అయితే ఇంకో రేటు చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అనుమతులు పేరుతో.. రెవెన్యూ అధికారులకు లంచాలు ఇవ్వాలి అనే పేరుతో ట్రిప్పర్ ధరలు పెంచుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల రవాణా చార్జీలు కూడా కస్టమర్ల దగ్గరే వసూలు చేస్తున్నట్లు సమాచారం. పరిసరాలల్లో మట్టి అక్రమ రవాణాదారుల వల్ల గుట్టలు కరిగిపోయి.. రూపురేఖలే మారిపోయాయని చెప్పవచ్చు.

# మంత్రి పువ్వాడ చేతుల మీదుగా సి.డి.ఐ. ఆధ్వర్యంలో ఎస్బిఐటి విద్యార్థులకు ప్లేస్మెంట్స్

**ఖమ్మం, జూన్ 16(మనం న్యూస్) :** కాంట్రాక్టర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, బిఏఐ, నాక్ సంయుక్త ఆధ్వర్యంలో యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సి.డి.ఐ. ద్వారా ట్రైనింగ్ ఇప్పించి వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ చేతులమీదుగా జివిపిఆర్ ఇంజనీర్స్ లిమిటెడ్లో 7 గురు విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే వ్యవసాయం తరువాత అతి పెద్ద వ్యవస్థ నిర్మాణ రంగం, ఈ రంగంలో ఉన్న అవకాశాలను విద్యార్థులు, యువత పెద్దఎత్తున వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సి.డి.ఐ. / బి.ఎ.ఐ / యన్.ఎ.సి కృషిని కొనియాడుతూ వీరు పెద్ద ఎత్తున మరిన్ని కార్యక్రమాలు ఖమ్మంలో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, బి.ఎ.ఐ., ఖమ్మం సెంటర్ చైర్మన్ మరియు సి.డి.ఐ. డైరెక్టర్, సామినేని వెంకటేశ్వరావు, బి.ఎ.ఐ ప్రతినిధులు కనపర్తి సీతయ్య, చల్లపల్లి శ్రీనివాసరావు, బి. సైదారావు, జక్కంపూడి కిషోర్, సంక్రాంతి ప్రసాద్, సామినేని వెంకటయ్య, హర్షవర్ధన్ రెడ్డి, బాలసాని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

